క్లుప్తంగా

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



దేవరకద్ర రూరల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్యాధికారి కృష్ణ అన్నారు. మంగళవారం హజీలాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కంటి పరీక్షలకు వచ్చిన వారికి అందుతున్న సేవలను స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ శరత్‌చంద్ర, సీహెచ్‌ఓ పరంకుశం, దత్తు తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ శ్రీకాంత్ కోరారు. మండలంలోని కందూర్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. కంటి సమస్యలు ఉన్న వారు శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్, గ్రామస్తులు దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

గండేడ్: గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొండాపూర్‌లో కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాధిక, రాజ్‌కుమార్‌రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

16న ఆత్మీయ సమ్మేళనం

అడ్డాకుల: ఈనెల 16న హైదరాబాద్‌లోని చంపాపేట వద్ద మంద నర్సింహారెడ్డి గార్డెన్‌లో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు తిరుపతిరెడ్డి నివాసంలో జరిగిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు రంగన్నగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ రమేష్‌గౌడ్, సర్పంచ్‌లు శ్రీకాంత్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

గండేడ్: గ్రామాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పెద్దవార్వాల్‌లోని బీసీ కాలనీలో బోరు డ్రిల్లింగ్ చేయించారు. మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్‌రెడ్డి, చెన్నారెడ్డి, కాశినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

గండేడ్: ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగంలో చేరి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఉద్యోగి అంటే కేవలం అధికారాలతో కాకుండా సేవా దృక్పథంతో పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి, శంకర్‌నాయక్, సూపరింటెండెంట్ ప్రతాప్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సత్యయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలేదీక్షలు

కోయిల్‌కొండ: మండలంలో గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలని మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలేదీక్షలు మంగళవారం 80 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మండల జేఏసీ కన్వీనర్ రామునాయక్, కోకన్వీనర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడారు. గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించే వరకు రిలేదీక్షలు కొనసాగిస్తామని తెలిపారు.

పరిశీలించి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

నవాబుపేట: ఎస్సీ ధ్రువీకరణ పత్రాలు పూర్తిగా విచారణ చేసిన అనంతరం అందించాలని దళిత సంఘాల నాయకులు శాంతయ్య, శ్రీకాంత్, సుధాకర్ తెలిపారు. మంగళవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు రాంచంద్రయ్య, శ్రీకాంత్, కృష్ణ, శంకర్, నర్సింహులు, అంజనేయులు, చెన్నయ్య పాల్గొన్నారు.

అనారోగ్యంతో అటెండర్ మృతి

భూత్పూర్: మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న జి.శ్రీనివాసులు(45) మంగళవారం తెల్లవారుజామున మహబూబ్‌నగర్‌లోని తన నివాసంలో మృతిచెందినట్లు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.శేఖర్, ప్రధాన కార్యదర్శి డి.నర్సింహులు తెలిపారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా, మంగళవారం తెల్లవారుజామున గుండెపోటు రావడంతో మృతిచెంది ఉండవచ్చని తెలిపారు. మృతుడి కుటుంబాన్ని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు పరామర్శించారు.



నివాళులర్పిస్తున్న కలెక్టర్ రవినాయక్, ఉద్యోగులు



మహబూబ్‌నగర్ మండలం దొడ్డలోనిపల్లిలో..



మిడ్జిల్‌లో..



నవాబుపేటలో..

బడుగుల ఆశాజ్యోతి పూలే

జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): మహాత్మా జ్యోతిబాపూలే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. పూలే జయంతి సందర్భంగా మంగళవారం జెడ్పీ హాల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా విద్యకు కృషి చేసిన మహనీయుడని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, డిప్యూటీ సీఈఓ మొగులప్ప, డీఆర్‌డీఓ యాదయ్య, మిషన్ భగీరథ ఈఈ పుల్లారెడ్డి, సూపరింటెండెంట్లు శ్రీహరి, విజయ్‌కుమార్, ఆనంద్, రవి, శేఖర్ తదితరులు నివాళులర్పించారు.

➡ తన జీవితాన్ని సమాజం కోసం అంకితం చేసిన వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని కలెక్టర్ రవినాయక్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా అధికారుల సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, ఆర్డీఓ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిబా పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, అధికారులు

➡ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు బి.రాజేశ్వర్‌గౌడ్, గ్రంథాలయ సిబ్బంది నివాళులర్పించారు. పీఆర్‌టీయూ నాయకులు, స్థానిక బీసీ స్టడీ సర్కిల్ ప్రాంగణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీటీఏ టీఎస్ ఆధ్వర్యంలో, జిల్లా టీటీడీపీ కార్యాలయంలో, జిల్లా బార్ అసోసియేషన్, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో, ఆర్టీసీ బస్టాండ్‌లోని రీజినల్ కాన్ఫరెన్స్ హాలులో, మహబూబ్‌నగర్ మండలం దొడ్డలోనిపల్లిలో, మెట్టుగడ్డలోని బీఈడీ కళాశాల ఆవరణలో మాల మహానాడు నాయకులు నివాళులర్పించారు. కోయిల్‌కొండ తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో, గండేడ్‌లోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

➡ జడ్చర్లలోని మున్సిపల్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అ అంబేడ్కర్ చౌరస్తాలోని పూలే విగ్రహానికి వివిధ కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మిడ్జిల్ మండల కేంద్రంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజాపూ తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పించారు. నవాబుపేట మండలంలోని అంబేడ్కర్ చౌరస్తా, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో పూలే జయంతి నిర్వహించారు.

➡ దేవరకద్ర మండలం కౌకుంట్ల, లక్ష్మీపల్లిలో పూలే జయంతిని నిర్వహించారు. భూత్పూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడ్డాకుల, మూసాపేట మండలాల్లో మంగళవారం జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



భూత్పూర్‌లో..



జడ్చర్లలో నివాళులర్పిస్తున్న నాయకులు



గండేడ్‌లో..



కౌకుంట్లలో..



జిల్లా కేంద్రంలోని కోర్టులో నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు



రాజాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో..



అడ్డాకుల మండలం కందూర్‌లో..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రుణమాఫీ



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్ రూరల్: బీఆర్‌ఎస్ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు, దోపిడీలు, దౌర్జన్యాలు కనిపిస్తున్నాయని టీపీసీసీ కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే రూ.2లక్షలలోపు ఉన్న పంట రుణాలను మాఫీ చేయడంతో పాటు గ్యాస్ సిలిండర్ రూ.500లకే అందిస్తామని అన్నారు. మంగళవారం మండలంలోని మాచన్‌పల్లిలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో పేద ప్రజలు పేదలుగానే మిగిలారని, బీఆర్‌ఎస్ నాయకుల ఆస్తులు మాత్రం వేలకోట్లకు పెరిగాయని ఆరోపించారు. మరోసారి అధికారంలోకి వస్తే ఏవిధంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచన చేయాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే తెలంగాణలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా, నాయకులు కనకగళ్ల శంకర్, ఫక్రు, అశు, చంద్రమౌళి, శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, రామచంద్రయ్య, బాలయ్య, మాజీ సర్పంచ్‌లు మాధవరెడ్డి, గోవింద్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మహబూబ్‌నగర్ రూరల్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రైతుబంధు మండల అధ్యక్షుడు మల్లు దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని కోటకదిరలో బీఆర్‌ఎస్ నాయకులు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే సర్పంచ్, అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారని, రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ మస్తాన్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లప్ప, యాదయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

రాజాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని సెంటర్‌లో మొత్తం 228మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు.

చిన్నచింతకుంట: పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని చిన్నచింతకుంట, పెద్దవడ్డెమాన్ రెండు పరీక్ష కేంద్రాల్లో 480మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.

నవాబుపేట: పదోతరగతి పరిక్షలు ప్రశాంతంగా ముగియటంతో మండల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పేపర్ లీకేజీల వ్యవహారం కొనసాగుతున్న తరుణంలో ఎలాంటి ఘటనలు జరుగుతాయోనని కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేసి పరీక్షలు నిర్వహించారు. మండలంలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాల్లో 784మంది విద్యార్థులకు గాను 779 మంది హాజరయ్యారు.



చిన్నచింతకుంటలో పరీక్ష కేంద్రం నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

బాధిత కుటుంబానికి పింఛన్ అందజేత

అడ్డాకుల: మండలంలోని కాటవరానికి చెందిన ఎరుకలి ఆంజనేయులు కుమారుడు ఎరుకలి శోభన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి మృతుడి భార్యకు ప్రభుత్వం ద్వారా పింఛన్ మంజూరయ్యే వరకు తన సొంత డబ్బులతో ప్రతి నెలా రూ.2వేల పింఛన్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఈ నెలకు సంబంధించిన పింఛన్ డబ్బులు రూ.2వేలను మంగళవారం గ్రామంలో బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు, కోఆప్షన్ ఖాజాషెరీఫ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, రాజునాయక్, కొండన్న, కృష్ణయ్య, రాము తదితరులు ఉన్నారు.



ఎంపీకి వినతి

దేవరకద్ర రూరల్: పట్టణంలో ఆర్వోబీ పనులు తుదిదశకు చేరుకున్నాయి. వచ్చే నెలలో ఆర్వోబీపై నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. ఇదే క్రమంలో ఆర్వోబీని ప్రారంభించిన అనంతరం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఉన్న రైల్వే గేట్‌ను ఎల్లప్పుడూ తెరచి ఉంచి రాకపోకలకు అనుమతిని ఇచ్చేలా అధికారులతో మాట్లాడాలని మంగళవారం ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డిని పలువురు యువకులు కలిసి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాధాకృష్ణ, యుగేందర్ రెడ్డి, జెక్కి, నవీన్, హరీశ్, నాని పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కోయిల్‌కొండ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శశికళ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జయరాములు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



జడ్చర్ల: మండలంలోని దుందుభీ వాగు నుంచి జడ్చర్లకు ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. బైరంపల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ శివపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మిడ్జిల్: మండలంలోని కొత్తపల్లి శివారులోని దుందుభీ వాగు నుంచి సోమవారం రాత్రి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గ్రామస్తులు పట్టుకున్నారు. డ్రైవర్ ట్రాక్టర్‌ను అక్కడే వదిలి పరారు కావడంతో పోలీసులకు అప్పగించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ రామ్‌లాల్‌నాయక్ తెలిపారు.

పాతపెన్షన్ విధానం అమలు చేయాలి

మహమ్మదాబాద్: ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని తొలగించి పాతపెన్షన్ విధానం అమలు చేయాలని ఉపాధ్యాయులు కోరారు. పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 16న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కాన్సిట్యూషనల్ మార్చ్ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్ విడుదల చేశారు. మండలంలోని ఉపాధ్యాయులు అధిక సఖ్యంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, బసప్ప, కృష్ణారెడ్డి, రాములు, రవీందర్‌రెడ్డి, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

భార్య, కుమారుడు కనిపించడం లేదని ఫిర్యాదు

అడ్డాకుల: అనారోగ్యానికి గురైన కుమారుడిని ఆస్పత్రికి తీసుకెళ్లిన భార్యతో పాటు కుమారుడి ఆచూకీ లేదని భర్త ఫిర్యాదు చేసిన సంఘటన మూసాపేట మండలంలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ విజయభాస్కర్ కథనం ప్రకారం.. జానంపేటకు చెందిన అంజమ్మ(35), సంజీవ దంపతులు. ఏడాది వయసున్న తన కుమారుడి ఆరోగ్యం బాగోలేదని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయిస్తానని ఈనెల 4న అంజమ్మ తన కుమారుడికి తీసుకుని మహబూబ్‌నగర్‌కు వెళ్లింది. తర్వాత ఆమెతో పాటు కుమారుడికి ఆచూకీ కనిపించలేదు. దీంతో భర్త సంజీవతో పాటు బంధువులు అంతటా వెతికారు. అయినా ఫలితం లేకపోవడంతో మంగళవారం మూసాపేట ఠాణాలో సంజీవ భార్య, కుమారుడు కనిపించడం లేదని ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ విజయభాస్కర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆంజనేయుడి విధేయత ఆదర్శం

నవాబుపేట: ఆంజనేయస్వామి విధేయత, భక్తి, శక్తి అనితర సాధ్యమని ప్రముఖ పండితుడు ప్రణేష్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఆంజనేయ దండకం, జీవిత విశేషాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు నర్సింహులు, చంద్రశేఖర్, చౌదరి వెంకటేశ్వరప్ప, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

పాలమూరు: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మైనార్టీ సెల్ విభాగం ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్లా సోహైల్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబెదుల్లా కోత్వాల్, డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు ప్రదీప్‌గౌడ్, సంజీవ్ ముదిరాజ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు జహీర్ అక్తర్, పట్టణ అధ్యక్షుడు అజ్మత్ అలీ, నాయకులు లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ ఖాద్రీ పాల్గొన్నారు.

దేవరకద్ర రూరల్: రంజాన్ పండుగను పురస్కరించుకొని కౌకుంట్ల మండల కేంద్రంలో మంగళవారం సర్పంచ్ స్వప్న, మండల నాయకుడు కిషన్‌రావు ముస్లింలకు ఇఫ్తార్‌ను ఏర్పాటు చేశారు. మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ నిలుస్తుందని అన్నారు.ఉపసర్పంచ్ నర్సింహులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండల కేంద్రంలోని మసీదులో డీసీసీబీ చైర్మన్ సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మతపెద్దలు ఉన్నారు.



జిల్లా కేంద్రంలోని ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాయకులు

క్షయరహిత సమాజానికి కృషి చేయాలి

నవాబుపేట: క్షయరహిత సమాజానికి సహకరించాలని మండల వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నవీన్ అన్నారు. మంగళవారం మండలంలోని కొండాపూర్‌లో సర్పంచ్ బోజమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. క్షయవ్యాధిని ముందుగానే గుర్తించి నిర్మూలన చేయా లని తెలిపారు. మాజీ సర్పంచ్ యాదయ్య, వైద్య బృందం శరభలింగం, గోపాలకృష్ణ, శ్రీనివాస్, అవినాష్, పంచాయతీ కార్యదర్శి సాయినాథ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారులు

నిరుద్యోగుల సమస్యలపై పోరాటం

పాలమూరు: రాష్ట్రంలోని నిరుద్యోగులు, విద్యార్థుల కోసం వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత వైఎస్ షర్మిల ఏర్పాటు చేసిన టీ–సేవ్ కార్యచరణ లోగోను మంగళవారం జిల్లా కేంద్రంలో నియోజకవర్గ కో–ఆర్డినేటర్ ఆర్.రవిప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ–సేవ్ ద్వారా రాష్ట్రంలో ఉద్యోగాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్స్, వసతిగృహాల్లో వసతి సౌకర్యాలపై పోరాటం చేయనున్నట్లు తెలిపారు. బిస్వాల్ కమిటీ రాష్ట్రంలో 1,91లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పిందన్నారు. సీఎం కేసీఆర్ మాత్రం రాష్ట్రంలో 80వేల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని, వాటిలో 43వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చిన ఒక్క ఉద్యోగం భర్తీ చేయాలేదన్నారు. ఈనెల 17న ఇందిరాపార్కు వద్ద రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల 48గంటల నిరహార దీక్షను చేపడుతున్నారని తెలిపారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని, దీక్షను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సామ్యూల్, శశిధర్, బాలరాజు, ఆశన్న, యాదయ్య, ప్రభు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో లోగో ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు అయ్యప్ప సునీల్, ఉపాధ్యక్షుడు ముకుందచారి, పట్టణ అధ్యక్షుడు మహేందర్ జీ, అయూబ్, పీటర్, అశోక్, ఎంబీ సలాం పాల్గొన్నారు.

జడ్చర్ల: టీఎస్‌పీఎస్సీ, ఎస్ఎస్‌సీ ప్రశ్నపత్రాల లీకేజీపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మరియమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ స్టూడెంట్స్ యాక్షన్ ఫర్ వెకెన్సీస్ అండ్ ఎంప్లాయిమెంట్ లోగోను ఆవిష్కరించారు.

